## గౌరవనీయమైన న్యాయమూర్తి డాక్టర్ బి. శివ శంకర రావు

## ఎమ్.ఎ.సి.ఎమ్.ఎ.నెం.264/2005

**తీర్పు:**

మోటారు వాహనాల దావాల ఛైర్మన్ , ట్రిబ్యునల్–కమ్–XI అదనపు జిల్లా న్యాయమూర్తి, గుంటూరు (సంక్షిప్తంగా, 'ట్రిబ్యునల్') యొక్క ఉత్తర్వు /అవార్డుతో గాయపడిన–హక్కుదారు వ్యధ చెంది ఈ అప్పీలును దాఖలు చేశారు. అట్టి ట్రిబ్యునల్ వారు ఎం.వి.ఓ.పి.నెం.1139/2002 ,తేది. *30-07-2004 నాడు రూ. 1,00,000/-* (రూపాయలు లక్ష మాత్రమే) పరిహారము కోరిన, రూ. 11,700/- (రూపాయలు పదకొండు వేల ఏడు వందలు మాత్రమే) దావాకు వ్యతిరేకంగా ప్రధానం చేశారు. మోటారు వాహన చట్టం, 1988 లో (సంక్షిప్తంగా, "చట్టం") సెక్షన్ 166 కింద పరిహారమును పెంచమని క్లెయిమ్ పిటిషన్ లో వేడుకొనిరి.

2. అప్పీలుదారు తరపు న్యాయవాది శ్రీ ఎన్.సుబ్బారావు మరియు 2 వ ప్రతివాది–న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున స్టాడింగ్ కౌన్సిల్ శ్రీ రవి శంకర్ జంధ్యాల యొక్క వాదనలు విన్నాము. 1వ ప్రతివాదికి నోటీసు అందిననూ ప్రాతినిధ్యం లేనందున హాజరు కానందున 1వ ప్రతివాది కేసు యొక్క యోగ్యతపై నిర్ణయం తీసుకోవటానికి రికార్డును పరిశీలించిరి. అప్పీలులో సౌలభ్యం కోసం కక్షిదారులను ట్రిబ్యునల్ ముందు చూపించిన క్రమములోనే ఇక ముందు కూడా సూచించబడుదురు.

*3.* క్లుప్తంగా అప్పీలులో చెప్పబడిన వివాదాలు ఏమిటంటే, ట్రిబ్యునల్  యొక్క అవార్డు చట్ట విరుద్ధము.  మరియు సాక్ష్యములో పసలేదు. మరియు కేసు యొక్క సంభావ్యతలకు విరుద్ధం. పరిహారం యొక్క పరిమాణంపై తప్పుడు నిర్ధారణకు వచ్చినదని ట్రిబ్యునల్ తప్పు పట్టిరి, గాయాల స్వభావము రుజువును బట్టి క్లెయిమ్ చేసినట్లుగా ఇవ్వడానికి బదులుగా  చాలా తక్కువ సొమ్మును పరిహారముగా ఇచ్చిరని పేర్కొనిరి. గాయాల వలన కలుగు నొప్పి, మరియు దాని కొరకు జరిగే చికిత్స మరియు దాని కోసం  అయ్యే మొత్తం ఖర్చును పరిశీలించి, ప్రార్థించినట్లుగా  నష్టపరిహారమును మొత్తముగా పెంచి, ఇప్పించుట ద్వారా అప్పీల్ ను అనుమతించమని కోరిరి.

4. అప్పీలులో ప్రస్తుతము పరిశీలనకు వచ్చు ముఖ్యాంశములు:

1. 1. ట్రిబ్యునలు ప్రధానము చేసిన నష్టపరిహారము న్యాయమైనదేనా మరియు అప్పీలులో, సవాలు చేయబడిన అవార్డు విషయములో ఈ కోర్టు కలుగ చేసుకొనవచ్చునా?  అలా అయితే న్యాయమైన నష్టపరిహారము కొరకు, ఎంత నష్టపరిహారము పెంచవలెను? మరియు ఎంత శాతం వడ్డితో  పరిహారమును పెంచవలెను?

*2.* 2. ఏ విధముగా  ఉండాలి ?

**<u>అంశము -1:-</u>**

5. ఈ అప్పీల్ లో ట్రిబ్యునల్ ముందు రుజువు చేయబడి, వివాదము లేని కేసు యొక్క వాస్తవాలు ఏమిటంటే, 03.05.2002 న, నేర వాహనమును నడుపుచున్న డ్రైవరు యొక్క దురుసు మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా ( లారీ నెంబరు.ఏపి-16-యు 5579) ప్రమాదముకు మూలమైనది. అట్టి లారీ 1వ ప్రతివాదికి చెందినది. పాలసీ పరిధిలో ఉన్న 2వ  ప్రతివాదితో భీమా

చేయబడినది. మరియు ప్రమాద సమయంలో వాహనం దొంగతనం చేయబడి దొంగ డ్రైవింగ్ చేసినప్పటికీ భీమా దారుడు అట్టి ప్రమాదమునకు బాధ్యత వహించాలి. 42 సంవత్సరాల వయస్సు గల శ్రీ షేక్ సలీం అనే పేరు గల, హక్కుదారుపైకి దూసుకెళ్లింది., అతడు పొన్నూర్ మండల్, గుంటూరు జిల్లాకు చెందిన మునిపల్లే గ్రామ నివాసి, వృత్తి రీత్యా మేస్త్రీ,అతడు తన 2 సంవత్సరాల కొడుకుతో పాటు తన సైకిల్ పై వెళుతుండగా, జరిగిన ప్రమాద ఫలితంగా అతను తీవ్రమైన గాయాల పాలయ్యాడు. ఎగ్జిబిట్ ఎ–3– మెడికల్ సర్టిఫికెట్టు ప్రకారం, తలకు గాయమైనందున, పుర్రె (ఫ్రాక్చర్) విరిగినది. ఐపిసిలోని విభాగము 337 క్రింద నమోదైన క్రైమ్ సంఖ్య: 38/2002 లోని ప్రధమ సమాచార నివేదిక ఎక్స్ బిట్.ఎ–1 మరియు చార్జ్ షీట్ ఎక్స్ బిట్.ఎ–2 దీనిని దృవపరిచేను. హక్కుదారుడు పి.డబ్ల్యు.1 ఇచ్చిన రుజువును బట్టియూ, మెడికల్ సర్టిఫికెట్టు ఎక్స్.బిట్ . ఎ–3 ప్రకారము అతని తలకు గాయమైనదనియూ, కాబట్టి రూ.1,00,000/– నష్టపరిహారం కోరెను. ఏదేమైనా, ట్రిబ్యూనల్ యొక్క ఎక్స్.బిట్. ఎ–3 లో వివరించబడినట్లుగా పి.డబ్ల్యు.1కు తగిలిన గాయాలు దృష్ట్యా మరియు చికిత్స సమయంలో అతను ఆదాయము కోల్పోయినందుకు, చైర్మన్ గారు మొత్తముగా రూ. 11,700/– (రూపాయి పదకొండు వేల ఏడు వందలు) నష్టపరిహారమును ప్రతివాది సంఖ్య. 1 మరియు 2 సంయుక్తంగానూ మరియు విడివిడి గాను చెల్లించవలెనని అవార్డును జారీచేసెను.

6. అప్పీల్ యొక్క కారణాలకు మద్దతుగా హక్కుదారు తరపు న్యాయవాది ఈ విధంగా వాదించెను. ఇవ్వబడిన పరిహారం అన్యాయం, అసమంజసమైనదినియూ, మరియు ట్రిబ్యునల్ అటువంటి కొద్దిపాటి మొత్తాన్ని ఇచ్చుట దోష భరితమనియూ, పేర్కొనెను. అయినప్పటికీ ఎటువంటి శ్వాశత వైకల్యాన్ని నమ్మకపోయినందున నిర్మాణాత్మక సూత్రం యొక్క గుణకం పద్ధతిని వర్తింప చేయక పోయినప్పటికీ ఎక్స్. ఏ. 3 లో సూచించబడిన గాయాల స్వభావం మరియు పిడబ్ల్యు 1 యొక్క సాక్ష్యాల ద్వారా మరియు గాయాల స్వభావం, దాని నొప్పి మరియు బాధ, ఆదాయ నష్టం మరియు అవసరమైన చికిత్స కోసం చేసే వైద్య ఖర్చులు పరిగణనలోనికి తీసుకొని న్యాయమైన నష్టపరిహారాన్ని అవార్డుగా ప్రధానము చేయవల్సి ఉన్నది.

7. నిర్ణయం తీసుకునే ముందు, కేసు యొక్క వాస్తవిక మాతృకలో ఏది న్యాయమైన నష్ట పరిహారం అని చూచినప్పుడు పరిపూర్ణ నష్ట పరిహారం సాధ్యం కాదని పేర్కొనుట సముచితము. మరియు ఛిద్రమైపోయిన మరియు విచ్చినమైన శరీరమును గాని లేక అకారమును గాని డబ్బు తిరిగి యదాస్థితికి తేలేదనియు, అనుభవించిన నొప్పికి నుండి ఉపశమనం పొందలేమని. లార్డ్ మోరిస్ చెప్పినట్లు. వార్డ్ **వర్సెస్. జేమ్స్ కేసులో,**[1] వ్యక్తిగత గాయం కేసులలో నష్టపరిహారాన్ని ఇవ్వడం ప్రాథమికంగా అనుభవాల నుండి మరియు సరిపోల్చదగిన సందర్భాలలో అవార్డుల నుండి పొందిన సాంప్రదాయిక అంకే అని లార్డ్ డెన్నింగ్ గమనించారు. అందువల్ల, అవయవ నష్టం లేదా దాని

[1] 1965(1) A11. E.R-563

శాశ్వత అశక్తత లేదా వైకల్యములు కల్గియున్న కేసులో , బాధితునికి నిర్దిష్టముగా ఎటువంటి కూర్పుతో కూడిన పైకము సరిపోవునని నిర్ణయించుట కష్టతరమైనది. వ్యక్తి అవయవమును కోల్పోవుటను, దాని యొక్క శాశ్వత వైకల్యమును గాని డబ్బుతో కొలవజాలము, డబ్బుతో మార్చజాలము . బాధితునకు లేక హఠాన్మరణము వలన ఆయన లేక ఆమె యొక్క చట్టబద్దమైన వారసులకు కల్గిన కష్టమును తగ్గించుటే దీని ఉద్దేశ్యము, ఇవ్వబడిన నష్ట పరిహారం చాలినంతగా లేకపోయివుట గాని అసమంజసమైనది గాని అతి హెచ్చుగా గాని తక్కువగా గాని ఉండరాదు. మానవ ప్రాణము యొక్క విలువను లేక అవయము లేక బాధను గాని కొలుచుటకు ఖచ్చితమైన , ఒకే విధమైన నిబంధన ఉండదు మరియు ఖచ్చితమైన లెక్కింపు ద్వారా, నష్టము ఊహించలేము, ప్రతి ఒక్క కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్థితులపై పొందవల్సియున్న నష్ట పరిహారము ఆధారపడి యుండును.చార్లే రెడ్ హౌస్ క్రెడిట్ వర్సెస్ టోలి అప్ జాన్ ఎల్ జే నష్టపరిహారాన్ని అంచనా వేయడం ఎప్పుడూ ఖచ్చితమైన ప్రమాణము కాదని, ఇది తప్పనిసరిగా ఆచరణాత్మకమైనదని వ్యాఖ్యానించెను. ప్యారీ వి. క్లెవర్ కేసులో **లార్డ్ మోరిస్, నొప్పి మరియు శారీరక**[2] పరిణామాలకు డబ్బును భర్తీ చేయడం కొన్ని అంచనాలు లేకుండా చాలా కష్టమని, అయితే డబ్బును మానవ బాధలతో మైర్యూ వ్యక్తిగత లేమితో సమానం చేయడం **అసాధ్యం అయినప్పటికీ, ద్రవ్యపరమైన**[3] అంచనా వేయడం కంటే ఇతర ప్రక్రియను రూపొందించలేమని గమనించారు. ఆర్. డి. హట్టంగడి వర్సెస్. పెస్ట్ కంట్రోల్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ లోని తీర్పులో పేరా సంఖ్య;12 లో అపెక్స్ కోర్ట్,

---

[2]1963(2) All.E.R-432
[3]1969(1)A11.E.R –555

దాని స్వభావంలో ఒక ట్రిబ్యునల్ లేదా కోర్టు ప్రమాద కేసులలో పరిహారం మొత్తాన్ని నిర్ణయించడం, ఇందులో కొన్ని అంచనా లు ఏర్పరచి, కొన్ని హైపోథికల్ పరిశీలన చేసి, వైకల్యం యొక్క స్వభావంతో అనుసంధానించబడిన కొంత సానుభూతిని మిళితపరచి, **నష్ట పరిహార మొత్తమును నిర్ణయించవలెను.కానీ పైన చెప్పబడిన**[4] అన్ని ముఖ్యాంశములను విషయ పరిజ్ఞానముతో చూడ వలెను.అందువలన, మరణము సంభవించినచో, అందరు క్లెయిమ్ దారుల యొక్క జీవనాధారము మరియు ఎస్టేట్, పోషణ, మార్గదర్శకత, ప్రేమ మరియు అనురాగము, ప్రత్యేకముగా చిన్న పిల్లలు, భార్య, సాహచర్యము కోల్పోవుట, రవాణా మరియు అంత్యక్రియల వ్యయములు మొదలగునవి పరిశీలించవలెను. మరణము సంభవించిన అన్ని కేసులో నష్ట పరిహారము గూర్చి వీటిని పరిగణించవలెను, మరియు గాయపడిన సందర్భములో, గాయముల స్వభావము, నొప్పి మరియు బాధ అనుభవించుట, సంపాదన కోల్పోవుట, మరియు ప్రత్యేకముగా ఏవిధమైన వైకల్యము మరియు తగిలిన గాయముల వలన జరుగబోవు వ్యయము మరియు తీసుకొనవల్సిన వైద్య స్వభావము వంటి వాహన ప్రమాద కేసులలో కూడా పరిస్థితుల4 మొత్తమును పరిశీలించుట ద్వారా, అంచనా వేయవల్సియుండును.

8. పైన పేర్కొన్న చట్టపరమైన స్థానం నుండి, వాస్తవిక ఆర్థిక స్థితిగతులకు వస్తే , ట్రిబ్యునల్ ఎక్స్. బిట్. ఏ. 3 మెడికల్ సర్టిఫికేట్ ప్రకారం హక్కుదారునికి తగిలిన నాలుగు గాయాలను

[4] 1995 ACJ 366(SC)-CA Nos.1799 &1800 of 1989 with SLP(Civil) 4586 of 1989

పరిగణనలోకి తీసుకోని చికిత్స సమయంలో సంపాదనను కోల్పోవడం పరిశీలించుట ద్వారా ఇచ్చిన రూ. 11,700/- నష్ట పరిహారం తక్కువగాను మరియు అన్యాయముగా నున్నది.రికార్డును పరిశీలించినప్పుడు మరియు ఎక్స్. ఏ. 3 గాయం ధృవీకరణ పత్రము ప్రకారం, హక్కుదారు-అప్పీలుదారుడు గాయపడినాడని తెలియుచున్నది. ఎడమ చెవి నుండి 10 సెం. మీ x 4 సెం.మీ. తల మధ్య వరకు చర్మము గీరుకుపోయినది. ముఖం యొక్క ఎడమ వైపున 2 సెం. మీ x 2 సెం.మీ వరకు చర్మము గీరుకుపోయినది. ఎడమ భుజంపై 5 సెం. మీ x 5 సెం. మీ వరకు చర్మము గీరుకుపోయినది. మరియు కుడి కడ్డీ ప్రాంతంపై 6 సెం.మీ x 4 సెం.మీ లోతైన గాయము కలదు. ఈ గాయాల కోసం తీసిన ఎక్స్-రే నివేదికలో రేాడియాలజిస్ట్ హక్కుదారుకి ఎముక సంబంధించి ఎటువంటి గాయాలు లేవని పేర్కొనేనుఎక్స్.బిట్. ఎ. 6 - రూ. 700/- (రూపాయి ఏడు వందలు మాత్రమే) కు వైద్య బిల్లులు. ఎక్స్.బిట్ ఎ.5 - స్కానింగ్ నివేదిక మరియు ఎక్స్.బిట్ ఎ.4 - ఓ.పి. చీటి. ఇవేమియు హక్కుదారునికి కేసును అతనికి ఉపయోగకరముగా చేయలేవు. ఎందుకంటే పైనా పేర్కొన్న ఎక్స్.బిట్స్ ఎక్స్.బిట్ ఎ.3 లో చూపిన హక్కుదారుడు పొందిన గాయలగూర్చి, వాటి చికిత్స గూర్చి మాత్రమే వివరించును.

9. పైన పేర్కొన్న వాటికి సంబంధించి మరియు గాయాల స్వభావం మరియు దాని తీవ్రత, మానసిక అఘాతము, నొప్పి మరియు బాధలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా, ఈ సంఘటనను చూడవలెను. ఎందుకంటే ఇవి తీవ్రమైన గాయాలు కాకపోయినా మరియు సాధారణ

రాపిడి గాయాలు కాదు ముఖ్యంగా నాల్గవ గాయం నుండి చూస్తే అది సాధారణ గాయము చీలిన గాయము కాదు. ఇది మొదటి మూడు గాయాలలో ప్రతి ఒక్కింటికి రూ. 5000/- (ఐదు వేలు మాత్రమే) మరియు నాల్గవ గాయం కోసం రూ. 7000/- (రూపాయలు ఏడు వేలు మాత్రమే) వైద్య ఖర్చులు మరియు చికిత్స కోసం రూ. 3,000/- మొత్తం రూ. 25,000/- (రూపాయి ఇరవై ఐదు వేలు మాత్రమే) ట్రిబ్యునల్ ప్రదానం చేసిన రూ. 11,700/- (రూపాయి పదకొండు వేల మరియు ఏడు వేలు మాత్రమే) నుండి దావాను పెంచడం ద్వారా నష్ట పరిహారముగా ఇవ్వవచ్చు.నష్ట పరిహారముగా రూ. 25,000/- (రూపాయిలు ఇరవై ఐదు వేలు మాత్రమే) పెంచడం ద్వారా ఇచ్చుట న్యాయమైన పరిహారము వడ్డీ విషయానికి వస్తే ట్రిబ్యునల్ ప్రదానము **చేసిన సంవత్సరానికి 9% చొప్పున వడ్డీ విషయములో[5] విబేధము లేనప్పటికి, టిఎన్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ వి. రాజా[6]** ప్రియా, సర్లా వర్మ వి. ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ కేసులలో స్థిరపరిచిన **చట్టము నుండి రాజేష్ వి.[7] రణబీర్** సింగ్ కేసులో అపెక్స్ కోర్ట్ యొక్క తాజా వ్యక్తీకరణ దృష్ట్యా ట్రిబ్యునల్ ఇచ్చిన సంవత్సరానికి 9% వడ్డీని సవరించడం మరియు తగ్గించడం ద్వారా సంవత్సరానికి 71/2% చొప్పున వడ్డీ ఇవ్వబడుతుంది.ఈ ప్రకారముగా తీర్మానించవలసిన అంశము-1 కి సమాధానము ఇవ్వబడినది.

---

[5](2005) 6 SCC 236
[6]2009 ACJ 1298
[7]2013(4)ALT 35(SC)

**అంశము-2**

10. ఫలితంగా, నష్ట పరిహారం యొక్క పరిమాణంపై ట్రిబ్యునల్ అవార్డును సవరించి రూ. 11,700/- (పదకొండు వేల ఏడు వందల మాత్రమే) నుండి రూ. 25,000/- (రూపాయిలు ఇరవై ఐదు వేలు మాత్రమే) పెంచడం ద్వారా అప్పీల్ పాక్షికంగా అనుమతించబడినది. పిటిషన్ తేదీ (ఎం.వి.ఓ.పి) నుండి అమలు /నోటీసుతో జమచేసే వరకు సంవత్సరానికి 7Â1/2% వడ్డీతో నష్ట పరిహారం చెల్లించడానికి సంయుక్తంగా మరియు విడివిడిగా ప్రతివాది సంఖ్య 1 మరియు 2, ఈ మొత్తాన్ని ఈ రోజు నుండి ఒక నెలలోపు వడ్డీతో జమ చేయాలని ఆదేశించిరి. , విఫలమైతే హక్కుదారు చట్టపరమైన చర్య ద్వారా అట్టి నష్ట పరిహారమును రాబట్టవచ్చును.అటువంటి డిపాజిట్టు లేక అమలు పరచి రాబట్టిన తరువాత మరియు పొందిన పిదప, దానిని హక్కుదారుడు తీసుకొనుటకు అనుమతింపబడెను.ఈ అప్పీలులో ఖర్చుల కొరకు ఎటువంటి ఉత్తర్వు లేదు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**డాక్టర్ బి. శివ శంకర రావు, న్యాయమూర్తి**

తేదీ: 29-10-2013

వి.వి.ఆర్

గమనిక: ఎల్ఆర్ కాపీని ముద్రించవలెను.